# హద్దు

-కె. వాసవదత్త రమణ

"స్వప్నా... నీ ఆఫీసు గొడవ ఇక ఆపుతావా?" రెండు చేతులు జోడిస్తూ ఏడుపు ముఖాన్ని అభినయించాడు మాధవ్!

"అంటే! నేను ఇప్పటిదాకా చెప్పిందంతా నువ్వు ఇంట్రస్టుగా వినలేదన్నమాటేగా?" కోపంగా అంది స్వప్న.

"విన్నాను. కానీ..." వస్తున్న నవ్వాపుకుంటూ అన్నాడతను.

"చాల్లే" తల తిప్పుకుంది స్వప్న విసురుగా.

తెల్లటి చీర, జాకెట్టు, తలనిండా జాజిపూలలో అందంగా మెరిసిపోతోంది ఆమె అతని కళ్లకి.

నెమ్మదిగా తనని తనవైపు తిప్పుకుని

"స్వప్నా! మన పెళ్లయి మూడు నెలలైంది. ఇవాళ నువ్వు కొత్తగా ఉద్యోగంలో చేరడం వల్ల ఫస్ట్ టైమ్ మన రొమాన్సు టైము జరిగింది. మేడమ్‌గారు ఇప్పుడు టైమెంతయ్యింది తెలుసా?" చిలిపిగా అన్నాడు ఒక కన్ను మూసి తెరుస్తూ.

ఆశ్చర్యపోతూ టైం వంక చూసి, "సారీ మాధవ్" అంటూ గుసగుసగా అతని చెవిలో చెబుతూ అతని మీదకు వాలిపోయింది స్వప్న.

"అమ్మయ్య" అంటూ బెడ్‌లైటు వేసి ఆమెను కౌగిట్లో బంధించాడు అతను.

❖ ❖ ❖

## జ్ఞాపకాలు

జ్ఞాపకాలు.. జ్ఞాపకాలు../గుప్పెడు గుండెనిండా..
ఉప్పెనలా వెల్లువై... జ్ఞాపకాలు
వరద గోదారిలా ఉరకలేసే... జ్ఞాపకాలు...
జ్ఞాపకాల మణీచికలో... అవిశ్రాంత పోరాటం
హృదయాన్ని అలజడి చేసేదొకటి...
గుండె పొరల్ని ఆప్యాయంగా తాకేదొకటి...,
మనసును కోసేదొకటి... మమతానురాగాల
మలయ మారుతం మరొకటి...,
జ్ఞాపకాల సుడిగుండంలో...
ఆనందం... ఆవేదన... సగం సగమై...
మది అలసి సొలసి పోతుంది...

-ఆలూరి అనూరాధ

"స్వప్నా.. రావాలి" అంటూ బైక్ కిక్‌కొట్టి స్టార్ట్ చేశాడు మాధవ్.

"ఆ వచ్చేస్తున్నా" అంటూ గబగబా ఇంటికి తాళం వేసి హ్యాండ్ బ్యాగ్ తగిలించుకుని స్వప్న వస్తుంటే ఆమెను చూసిన అతని గుండె లయ తప్పింది.

"స్వప్నా.. చాలా సెక్సీగా ఉన్నావీ చీరలో"

"మాధవ్.. ఛీ! నిజంగా సిగ్గులేదు. పెళ్లాన్ని సెక్సీ అంటావా?" ఎర్రబడిన ముఖంలో ఎగురుతున్న ముంగురులను సవరించుకుంటూ సెలయేరులా వచ్చి అతని నడుం చుట్టూ చేయివేసి కూర్చుంది.

"నా స్వప్న, నా ఇష్టం. ఏమన్నా అంటాను, ఏదైనా చేస్తాను" మాధవ్ గొంతు ప్రవోకింగ్గా పలికింది.

అతని పొట్ట మీద చిన్నగా గిల్లి, అతన్ని హత్తుకుని కూర్చుని "చాల్లే! ముందు చూసుకుని బైక్ సరిగా నడుపు. ఎప్పుడూ అవే మాటలా" అంది నవ్వేస్తూ.

"అబ్బా, అప్పుడే ఆఫీసు వచ్చేసిందా!" లేని విసుగును తెచ్చిపెట్టుకుంటూ అన్నాడు అతను.

"బై మాధవ్. మళ్లీ ఈవెనింగు సిక్స్ కల్లా వచ్చేసెయి. ఓకేనా" చలాకీగా చేయి ఊపుతూ లోపలికి నడిచింది.

మాధవ్ గాల్లో చిన్న ముద్దు విసిరేసి బైక్‌ను ముందుకు దూకించాడు.

నవ్వుకుంటూ లిఫ్ట్ ముందుకు వెళ్లి నిలబడింది.

పక్కన ఉన్న అమ్మాయి నిన్న ఆఫీసులో చూసిన ముఖంలా అనిపించి-

"హాయ్! ఐ యామ్ స్వప్నా. నిన్ననే ప్రోగ్రామర్‌గా జాయిన్ అయ్యాను" అంది పలువరస తళుక్కుమనేలా నవ్వుతూ.

ఆ అమ్మాయేం నవ్వలేదు.

"హాలో" అంది ముక్తసరిగా.

చిన్నబుచ్చుకుంది స్వప్న. "బొత్తిగా మానర్సు లేని మనిషిలా ఉంది" అనుకుంది మనసులో.

"హాయ్ వాణీ" సీనియర్ మేనేజర్ మోహన్ కారు పార్కుచేసి వస్తూ ఆమెను విష్ చేశాడు.

"హలో మిస్టర్ మోహన్, మీరు లేటు అయ్యారా" చక్కగా నవ్వుతూ అతన్ని పలకరించి కబుర్లు

చెబుతుంటే ఒళ్లు మండిపోయింది స్వప్నకి.

'అబ్బో నే పలకరిస్తే ఎంత పోజు కొట్టింది. ఇప్పుడేమో అతనితో జోకులేస్తూ కిలకిలా నవ్వుతోంది. భలే టక్కరి మనిషే' అనుకుంది తల పక్కకి తిప్పుకుంటూ.

లిఫ్ట్ ఎక్కి అతనితో అలా మాట్లాడుతూనే ఆఫీసులోకి వెళ్లిపోయిందామె. ఒక్క వారం గడిచేటప్పటికి ఆఫీసు విషయాలన్నీ అర్థమయ్యాయి స్వప్నకి. అనుకోకుండా వచ్చిన ఒక అవకాశాన్ని ఆమె నేర్పుగా ఉపయోగించుకుని ప్రతిభను ప్రదర్శించడంతో అందరి దృష్టిలో స్వప్న విలువ పెరిగింది. కాని కొందరికి అసూయ కలిగింది. ఎవరెస్టు ఎక్కిన ఆనందంలో ఉన్న స్వప్నకి మెరమెరలాడుతున్న అసూయతో తన వంక తినేసేలా చూస్తున్న వాణిని చూస్తుంటే ఎందుకో భయం వేసింది.

❖ ❖ ❖

"మాధవ్! ఆ వాణిని చూస్తే నాకు కంపరం లేస్తోంది. ఎప్పుడూ పక్కవాడిని ఎలా తొక్కేయాలా అని చూస్తూ ఉంటుంది" రాత్రి అతని గుండెల మీద పడుకుని ఆవేదనగా అంది స్వప్న.

"స్వప్నా! ఎందుకు ఆఫీసు విషయాలు ఇంటి వరకు క్యారీ చేస్తావు?" ఆమెను రెండు చేతులతో చుట్టేస్తూ ముద్దుగా విసుక్కున్నాడు.

"నేను ఆమె ప్రవర్తనకి చాలా హర్టు అవుతున్నాను. కావాలని నన్ను పదే పదే ఇన్సల్టు చేస్తోంది."

"స్వప్నా! ఒక మాట చెప్పనా. యూ షుడ్ థింక్ యూ ఆర్ లక్కి. ఎందుకంటే ఆ అమ్మాయి కనీసం కనిపించేలా ఎదురుగుండా డైరెక్టుగా ఏడుస్తోంది కాబట్టి. ప్రతివాడూ పక్కవాడిని చూసి ఏడవడం తమ జన్మహక్కుగా ఫీలయిపోతున్నారు. తోటివాడి తెలివితేటల్ని, మంచితనాన్ని గుర్తించి మనస్ఫూర్తిగా అభినందించే మనుషులే బొత్తిగా కరువైపోతున్నారు. పైకిమటుకు గొప్పతనాన్ని గుర్తించినట్టు 'వెల్ డన్' అని భుజంతట్టి, పక్కకి వెళ్లి, 'వాడేం గొప్ప కాదురా! బాస్‌ని మస్కాకొట్టి ఎదుగుతున్నాడు' అంటూ దుష్ప్రచారం చేస్తారు."

"ఏమో బాబూ! నాకైతే అలాంటి మనుషులు పడరు" అంది.

"పిచ్చి! ఇంత సుతిమెత్తని మనస్సయితే ఎలా? అన్నిటినీ ధైర్యంగా ఫేస్ చేయాలి కాని" అన్నాడు.

స్వప్న కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

## నిప్పు

ఆపదలో చేసినా
ఆనందంలో చేసినా
అప్పు నిప్పులాంటి
సంపాదన సర్వస్వం
కర్పూరంలా హరించి
ముప్పతిప్పలు పెట్టి
జీవితాన్ని వెక్కిరిస్తుంది

## సమాజం

'ఊ' కొడుతున్నంత కాలం
'జో' కొట్టమంటుంది / ఉరికి ఉవ్వెత్తుగా
ఊపిరి విడిస్తే / పారిపోతుంది

## ఏం తెలుసు...?

కొడిగట్టిన దీపానికేం తెలుసు?
క్రొవ్వెలుగుల సంగతి!
కరడుగట్టిన గుండెకేం తెలుసు?
కారుణ్యం సంగతి!
మనసులేని మనిషికేం తెలుసు?
మానవత్వం సంగతి!
అష్టైశ్వర్యాల పేగుకేం తెలుసు?
ఆకలి సంగతి!
నిదురించిన మనిషికేం తెలుసు!
నిప్పులాంటి నిజం సంగతి!

## దురవస్థ

బస్సుల్లో యాచకులు
బజార్లలో కీచకులు
పేవ్‌మెంట్లపై పేషంట్లు
ప్రేగుల్లో ఆకలి మంటలు
అడుగడుగున లంచాలు
అంతుచిక్కని వంచనలు
ఆకాశానికి అందుకున్న ధరలు
అగాధంలో యిరుక్కున్న సిరులు
ప్రేమను మాటల నటనలు
ప్రాణాలు తీసే రాక్షస ఘటనలు
ఇదీ! ఈనాటి మన వ్యవస్థ
ఇంతకంటె ఏముంది దురవస్థ...?

-సి. కామేశ్వరరావు

## తేడా!

బాల్యంలో / భావం వ్యక్తీకరించలేదు
మాటలు / తడబడేవి!
ఇప్పుడు / వృద్ధాప్యంలో
సొంత భావ వ్యక్తీకరణకు తావులేక
మాటలు తడబడుతున్నాయి!

## గె(అ)లుపు!

నేను / కథలతో
అలసిపోతాను!
కవిత్వంతో
సేదతీరుతాను!!

## ఫైర్!

ఆమెతో / ఎఫైర్
ఫైరయింది!
తల్లయ్యేక / పాలిస్తాగానీ
పాలివ్వనంది!!

## విచిత్రం

విధి / నిధినిచ్చింది
ప్రతినిధికి!
కష్టాల్నిచ్చింది / కష్టమరుకి!

## కష్టంలో కష్టం!

డబ్బుల్లేని / కష్టకాలంలో
జ్ఞాపకమొచ్చింది / దేవాలయం!
మరో కష్టం
ఎదురైంది
తోపులాటల్లో
పర్సెవరో కొట్టేశారు!!

## తేడా!

వారానికొకసారైనా
సెలవు పెట్టడం
వాడికి వారసత్వం!
సెలవు పూట కూడా
పనిచెయ్యడం
వీడికి బానిసత్వం!!

-గుడిమెట్ల గోపాలకృష్ణ

"అరే స్వప్నా" అంటూ ఆమెను దగ్గరగా హత్తుకుని,

"మనకేం తక్కువ చెప్పు. ఏదో సరదాపడ్డావని ఉద్యోగం చేయమన్నానే కాని, లేనిపోని ఆలోచనలతో నువ్వు మనస్సు పాడుచేసుకునేలా అయితే ఉద్యోగం వెంటనే మానేసేయ్" అన్నాడు.

అతని మాటలకు చటుక్కున కోపం వచ్చేసింది ఆమెకి.

"ఏదో నా ఆఫీసు విషయాలు చెప్పావని నీకు తక్కువగా కనపడుతున్నానా ఏంటి? ఉద్యోగం మానేయమంటున్నావు. నేనేం మానను."

కళ్ళు గట్టిగా తుడుచుకుంటూ, "నేను చిన్నప్పట్నుంచి గారంగా పెరగడం వల్ల చిన్న తేడా వచ్చినా నా కళ్ళలో నీళ్ళు ఊరికే వచ్చేస్తాయి అంతే" అంది రోషంగా.

"గారాల పట్టి! మీకెలా తోస్తే అలా చేయండి, సరేనా" హాస్యంగా అన్నాడతను నవ్వాపుకుంటూ.

చివ్వున లేచి మంచానికి అటువైపుకి తిరిగింది అలకగా.

అలిగిన ముఖం ఇంకా ముద్దొచ్చింది అతనికి.

"బంగారి! నీ అలక మాని దీనుడ్ని కరుణించు తల్లీ" అందుకు బహుమతిగా ముందుగా ఇదిగో ముద్దు" అంటూ గట్టిగా ముద్దు పెట్టాడు తన వైపుకు లాక్కుంటూ.

"అలాగే భక్తా" అంటూ ఫక్కున నవ్వేస్తూ అతన్ని చుట్టుకుపోయింది స్వప్న.

"అంతలోనే కోపం, ఇంతలోనే నవ్వు! ఏమిటీ అమ్మాయి? ఇంత స్వచ్ఛత అసలు ఎక్కడయినా ఉంటుందా, నా స్వప్నలో తప్ప" తన్మయత్వంగా అనుకున్నాడు మాధవ్.

❖ ❖ ❖

"వాణి! బాస్ ఇది అర్జంట్‌గా చేయమన్నారు. ఇంతకు ముందు మీరు చేసిన అప్లికేషన్ ఇది. నాకు కొన్ని డౌట్లు ఉన్నాయి. కొంచెం క్లియర్ చేస్తారా?" మృదువుగా అడిగింది స్వప్న.

"ఇప్పుడు.. నో వే! నేను చాలా బిజీగా ఉన్నాను. తర్వాత చూద్దాం" కేర్‌లెస్‌గా అంది వాణి.

"వాణి! నేను సాయంత్రానికల్లా ఎమ్‌డీకి ఇవ్వాలి ఈ ఎసైన్‌మెంట్. కొంచెం టైమ్ తీసుకుని చెప్పేస్తే" ఆమె తీరుకు నొచ్చుకుంటూ లేని సహనాన్ని తెచ్చుకుంటూ అంది స్వప్న.

"ఇంతలో వాణి టేబుల్ మీద ఉన్న ఇంటర్ కమ్ మోగింది.

"హాయ్ రమేశ్! ఏంటీ? ఆ ఫ్లాపీలా. అబ్బా చాలా రోజులయ్యింది. లేదు, సిస్టమ్‌లో డేటా లేదు. వెతకాలి. నీ బ్యాకప్‌లో ఉండొచ్చు. అబ్బా, ఇప్పుడేనా? తప్పుతుందా? సరే, వస్తాన్లే. ఇద్దరం కలిసి వెతుకుదాం"

ఓరకంట స్వప్నను చూస్తూ గొంతు రకరకాలు మారుస్తూ మాట్లాడేసి వయ్యారంగా నడుస్తూ రమేశ్ కాబిన్‌లోకి దూరింది వాణి.

స్వప్నకి కోపం నషాళానికి అంటింది. కోపంలో ఎగిసిన కడలి తరంగాల్లా సీనియర్ మేనేజర్ మోహన దగ్గరకు వెళ్లింది.

అతనికి నలభై పైనే ఉంటుంది వయస్సు. మనిషి యాక్టివ్‌గా ఉంటాడు. ఎమ్‌డీ తర్వాత స్థానం ఆయనదే. అందరికీ ఆయనంటే చాలా విలువ, గౌరవం. చాలా సిన్సియర్. ఎమ్‌డీకి ఆయనంటే గురి.

"మే ఐ కమిన్ సర్?" అంది స్వప్న.

"రండి స్వప్నా"

లోపలికి వెళ్ళడమే తడువుగా, వాణి ప్రవర్తన గురించి చాలా ఆవేశంగా చెప్పేసింది. "ఇలా అయితే ఆమెతో కలిసి పనిచేయడం చాలా కష్టం సార్. నేనూ కొత్తగా జాయిన్ అయ్యాను. నాకు ఇదే ఫస్ట్ జాబ్. కొంచెం గైడెన్స్ ఇస్తే చాలు, నేనే స్వయంగా చేసుకో గలను. కానీ ఆమె చెప్పదు. పైగా ఎమ్‌సీఏవి కదా, ఈ మాత్రం తెలీదా" అంటూ చులకనగా మాట్లాడు తుంది" ఆవేదనగా అంది.

"స్వప్నా, నేను వాణితో మాట్లాడతాలే. నీకు అన్నీ వివరంగా చెప్పమని చెబుతానులే" అన్నాడతను స్టైలుగా.

అతని మాటల్లో ఏదో అపశ్రుతి వినిపించింది, అతని చూపుల్లో ఏదో తేడా.

❖ ❖ ❖

'అస్సలు ఒకళ్ళ మీద చాడీలు చెప్పాలంటేనే అసహ్యం, చిరాకు. కాని చివరికి తప్పలేదు.' చికాగ్గా అయింది ఆమె మనస్సంతా. ఎలాగో తిప్పలుపడి వర్కు పూర్తిచేసి సాయంత్రానికికల్లా ఎమ్‌డీ టేబుల్ మీద పెట్టేసి బయలుదేరుతూ యథాలాపంగా మోహన్ కేబిన్‌కేసి చూసింది.

మోహన్, వాణి టీ, స్నాక్స్ కలిసి తింటూ, కబుర్లు చెప్పుకుంటూ కిలకిలా నవ్వుకుంటున్నారు. 'స్వప్నా' అంటూ వాణి ఏదో చెబుతోంది. స్పష్టంగా వినపడింది

## హృదయం చెప్పిన తీర్పు

ఎందుకలా హింసపడతావు
లేత గాలిని శ్వాసలోకి నింపుకొని
అనుభూతులను ఆత్మలోకి ఒంపుకుంటూ
అలా నదీ తీరం దాకా వెళ్ళివద్దాం!
ఆకాశానికి వేసిన నిచ్చెనలు కదా
మన చూపులు
వాటి మీదుగానే అంతరిక్షాన్ని చుట్టివద్దాం.
నువ్వు నిరంతరం గాయపడొద్దు
ఏ కలుషితాన్ని
మనసులోకి చొప్పించుకోవద్దు
వెన్నెల ఆలపిస్తోన్న నిశ్శబ్ద గీతం
గుండె నిండా నింపుకో.
రెప్పల వెనుక అందంగా ఇమిడిన కలలు
వాటిల్లో అపురూప స్వప్నాలు
ఆ రెంటినీ కలిపి
కవలల్లాంటి వాక్యాల తోటల్లోకి
నిన్ను నీవు నడిపించుకో.
ఎందుకని ఉద్రేకాలతో దగ్ధమవుతావు?
కల్లోలిత ఉద్వేగాలతో కుళ్లిపోతావు?
శ్వాసమీద ధ్యాస నిలిపి చూడు
నువ్వొక ఇంద్రధనుస్సు మీద నడక సాగిస్తున్న
పాటల తోటవని తెలుసుకుంటావు.
అందంగా పరుచుకున్న
అవని మీది ప్రకృతిలా
నీకు నీవే పరుచుకుని ఉన్నావు.

## విరహం

చెరగని జ్ఞాపకాలతో
చెరసాల జీవితం
చిరునవ్వు ఏమిటో
చింతంటే ఏమిటో
కన్నీటి చుక్కలో
కనపడని భావం
ఉన్మాదమో
ఉద్వేగమో
అట్టహాసం వెనుక అర్థమేదో?

-మండాది గోపీనాథ్

ఆ మాట స్వప్నకి.

స్థాణువయిపోయింది స్వప్న. కోపం, అసహ్యం, జుగుప్స.. అన్నీ ఏకకాలంలో కలిగాయి ఆమెకు. అవమానంతో ఉడికిపోయింది.

❖ ❖ ❖

రాత్రి డిన్నర్ టైములో తన బాధనంతా మాధవ్ ముందు వెళ్లబుచ్చుకుంది.

"మాధవ్! వాళ్లిద్దరూ ఒక్కటే. ఇద్దరు నా మీద చెప్పుకుంటూ నవ్వుకుంటుంటే ఛ! నాకు చాలా అసహ్యం వేసింది. కంచే చేను మేస్తే" ఆవేశంతో మాట పెగల్లేదు ఆమెకి.

## కన్నతల్లి!

అది నాకు ఊహ తెలియని ప్రాయం
అమ్మ చందమామను చూపిస్తూ...
గోరుముద్దలు తినిపించే ఆ మధుర క్షణం
చిన్నారులందరికీ చిరస్మరణీయం
తల్లిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ
కష్టనష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ
తన జీవన పోరాటం కొనసాగిస్తూ...
నా అభివృద్ధే తన ధ్యేయంగా నన్ను
తీర్చిదిద్దిన కన్నతల్లి నాకు ప్రత్యక్ష దైవం
ఈ సమాజంలో వింత పోకడలు కడు విడ్డూరం
మంచి చెడుల తారతమ్యం తెలియని
నవ నాగరికతా ప్రభావం
యువతరం అనుసరిస్తున్న వింత ఆలోచనా విధానం
భావితరానికి అవి ప్రమాద భరితం
మితిమీరిన నమ్మకం వారి స్వయంకృతాపరాధం
అహం దెబ్బతింటుందనే వారి వితండవాదం
నైతిక విలువలను విస్మరించే వారి నైజం
గమ్యం తెలియని బాటసారిలా సాగే వారి పయనం
మేధావులను సహితం కలవరపరచటం ఆశ్చర్యకరం
ఈ పరిణామాల నేపథ్యంలో ఓ చిన్న ఆశాకిరణం
వెలుగుల్ని ప్రసరిస్తూ ప్రసాదించాలి వారికి జ్ఞానోదయం
మన సంస్కృతీ సంప్రదాయాలే వారికి దిశా నిర్దేశం
మన ప్రాచీన నాగరికతా వైభవం వారికి స్ఫూర్తిదాయకం
చరిత్ర పుటల్లోని జీవిత చరిత్రలు వారికి ఆదర్శప్రాయం
జన్మనిచ్చిన 'కన్నతల్లి'ని గౌరవించడం మన కర్తవ్యం

**-తంగెళ్ల పాండురంగ శర్మ**

మాధవ్‌కి తనని ఎలా సముదాయించాలో అర్థం కాలేదు.

"స్వప్నకి లోకం పోకడే తెలీదు. మన చుట్టూ జరిగేవన్నీ పట్టించుకుంటే ఎలా? కాలేజీ నుంచి డైరెక్టుగా ఉద్యోగంలో చేరితే ఇలాంటి స్ట్రెయిట్ ఆలోచనలే యూత్‌లో ఉంటాయి. కాని మంచి చెబితే, ఈ రోజుల్లో వినిపించుకునేదెవ్వరు? సిటీల్లో మరీను. నీ దోవ నీదే, నా దోవ నాదే అంటూ ఊసరవెల్లిలా సందర్భాన్ని బట్టి రంగులు మార్చేస్తారు. స్వప్నకి ఇది అర్థం అయ్యేలా ఎలా చెప్పడం. ఎలా చెప్పినా ట్రేట్ అయిపోతుంది." ఆలోచనల్లో పడ్డాడు.

❖ ❖ ❖

"రామూ, టీ తెచ్చిపెట్టవా. తల పగిలి పోతోంది. ఈ రిపోర్టు అర్జెంటుగా ఇచ్చేయాలి" హడావుడి పడుతూ అంది స్వప్న అటెండరుతో.

"అలాగేనమ్మా" అంటూ రాము కిందికి వెళ్లాడు.

మధ్యలో ఎందుకో టైం వంక చూసింది. అబ్బా! అప్పుడే తొమ్మిదైంది. మాధవ్‌కి ఫోన్‌చేసి ఇంకో అరగంటలో రమ్మనమని చెప్పాలి" అనుకుంటూ సెల్ తీసింది. ఆఫ్‌లో ఉంది. చార్జింగ్ అయిపోయింది. "అయ్యో, మాధవ్ నా కోసం ట్రై చేస్తున్నాడేమో! ఆఫీసు ఫోనులు ఇప్పుడు పనిచేయవు. జీరో డయల్ ఫోన్ మోహన్ కాబిన్‌లో ఉంది. అక్కడికి వెళ్లి ఫోన్ చేద్దాం" అనుకుంటూ లేచింది స్వప్న. అందరూ వెళ్లిపోవడంతో ఆఫీసంతా ఖాళీగా ఉంది. మోహన్ కాబిన్ తలుపు తెరిచి చూసి నిర్ఘాంతపోయింది స్వప్న.

'ఒకరి కౌగిట్లో మరొకరు పెనవేసుకుపోయి, మోహన్, వాణి.'

ఒక్క అంగలో సీట్లోకి వచ్చి పడింది స్వప్న. ఆమె మెదడంతా వేడెక్కిపోయింది.

మాధవ్‌కి ఫోన్ చేయడం కూడా మరిచిపోయి అలాగే శిలావిగ్రహంలా కూర్చుండిపోయింది.

ఇంతలో హఠాత్తుగా ఎమ్‌డీ లోపలికి వస్తూ కనిపించారు. ఆ వెనకే టీ తీసుకుని రాము వచ్చాడు.

"స్వప్నా, యూ డింట్ గో" అన్నారాయన ఆశ్చర్యంగా టైం వంక చూస్తూ.

"నో సర్! అర్జంట్ ప్రాజెక్టు వర్క్ ఉంది. అందుకే ఉండిపోయాను" తడబడుతూ అంది.

ఆమెను పరిశీలనగా చూస్తూ, "ఓకే" అంటూ ముందుకు వెళ్లిపోతూ మళ్ళీ వెనక్కి వచ్చి మోహన్ కేబిన్ వైపు నడిచాడు.

"మిస్టర్ మోహన్" అంటూ డోరు తెరచి "జపాన్ నుంచి అర్జంట్ ఫాక్స్ వచ్చింది" అంటూ ఏదో చెప్ప బోతూ లోపలి దృశ్యం చూసి ఆయనా నివ్వెర పోయాడు.

"మిస్టర్ మోహన్, కమ్ టు మై కేబిన్" అంటూ తన రూమ్‌కి వెళ్ళిపోయాడు విసురుగా.

రాముకి విషయం అప్పటికి అర్థమైంది. స్వప్న వంక చూస్తూ, "అమ్మ! సార్ కిందనే ఉన్నారు. మిమ్మల్ని రమ్మంటున్నారు. మీరు ఫోన్ చేయలేదని కంగారు పడుతున్నారు" అన్నాడు.

"ఆ!" తెప్పరిల్లుతూ స్వప్న బ్యాగు తీసుకుని కిందకు వెళ్లింది.

రాత్రి జరిగినంతా మాధవ్‌కి చెప్పి, "మాధవ్, వాళ్లిద్దరూ నన్ను ఏడిపించుకుని తిన్నారుగా, బాగా అయ్యింది. రేపు ఇద్దర్నీ ఎమ్‌డీ గెంటేస్తారు. పీడా వదిలి పోతుంది" సంతోషంగా అతన్ని అల్లుకుపోతూ అంది స్వప్న.

❖ ❖ ❖

మర్నాడు ఆఫీసుకు చేరగానే తన సీట్లో కులాసాగా పనిచేసుకుంటున్న మోహన్‌ని చూడగానే స్వప్న స్టన్ అయింది.

'కలా, నిజమా' అనుకుంటూ మరీ చూసింది. 'నో డౌట్. ఎక్కడో ఏదో జరిగింది. ఆఫీసులో ఇంత అసహ్యంగా వాళ్లు ఎమ్‌డీకి డైరెక్ట్‌గా పట్టుపడితే?' రకరకాల ఆలోచనలు చుట్టుముట్టడంతో ఏ పనీ చేయలేకపోతోంది స్వప్న.

ఆఫీసంతా గుసగుసలు. అందరికీ విషయం తెలిసినట్టే ఉంది. నెమ్మదిగా లేచి ఎమ్‌డీ పీఏ లిజీ దగ్గరకు వెళ్లింది.

"బిజీనా లిజీ" పలకరిస్తూ పక్కనే కూర్చుం.

"వెరీ బిజీ స్వప్నా" వాణిని జాబ్ నుంచి తీసే శారుగా. ఊస్టింగ్ ఆర్డర్స్, సెటిల్‌మెంట్స్ అన్నీ అర్జంటుగా ఎమ్‌డీ టేబుల్ మీద పెట్టాలని ఆర్డరు" అంది లిజీ హడావుడిగా.

"అదేమిటి, వాణి ఒక్కదానే పనిష్ చేసారా" నమ్మలేనట్టుగా అంది స్వప్న.

"నేచురల్లీ! మోహన్ అంటే సీనియర్‌ని వదులు కుంటే ఇంకో కంపెనీ ఎంచక్కా ఎగరేసుకుపోతుంది. మనకి బిజినెస్సు లాస్ కదా. అదే వాణి పోతే, ఆ పని స్వప్న చేస్తుంది" మెత్తగా నవ్వింది లిజీ.

"మరి మోరల్స్..."

స్వప్న ముఖం వాడిపోయింది. కాసేపటికి అలసటగా అనిపించి 'తలనొప్పి'గా ఉందని చెప్పేసి 'హాఫ్ డే' లీవు పెట్టి, ఇంటికి వెళ్లిపోయింది స్వప్న.

స్వప్నకి ఒంట్లో బాగాలేదని ఆదుర్దాగా ఇంటికి వచ్చేశాడు మాధవ్.

"స్వప్నా! వాటీజ్ దిస్! ఆఫీసు బాధల్ని నీ బాధలుగా చేసుకుని తలనొప్పి తెచ్చుకుంటావా? ఏదో సామెత చెప్పినట్టుగా ఉంది?" అయినా ఎంతసేపు ప్రతి విషయం నీవైపు నుంచే ఆలోచిస్తావు కాని, అవతలి వాళ్ల వైపు నుంచి అస్సలు ఎందుకు ఆలోచించవు?" విసుక్కుంటూ టాబ్లెట్, మంచినీళ్లు ఇచ్చాడు.

"ఏంటీ మాధవ్ వాళ్ల వైపు నుంచి ఆలోచించేది. ఒళ్లు బలిసి. పెళ్లయినవాడు, వాడికి సిగ్గులేదూ. ఆ వాణి, క్యారెక్టర్ లెస్ ఆడది. తలుచుకుంటేనే వాళ్ల ప్రవర్తనకి జుగుప్స కలుగుతోంది" కంపరంగా అంది.

"స్వప్నా" ఊరికే ఆవేశపడకు. నిదానంగా ఉండు. వాణి నీకంటే మూడేళ్లు పెద్దదన్నావు. అయినా పెళ్లి కాలేదు. వై? ఆమెకి ఫ్యామిలీ ప్రాబ్లెమ్స్ అని నువ్వే చెప్పావు. ఒక్కసారి శాంతంగా ఆలోచించు. తనకంటే

## స్త్రీ జాతీ మేలుకో!

స్త్రీ జాతికి లేదు మోక్షము
దక్షుని యజ్ఞమే సాక్ష్యము
చెదిరిన ముంగురులే సాక్ష్యము
కమిలిన దేహమే సాక్ష్యము

అబల అంటేనే లోకువ
అణచబడేదే ఈ మగువ
ధర్మజుని జూదాన ఓడిన
హరిశ్చంద్రుడే అమ్మివేసిన

మదిలోని మాట తెలుపక
గుండెను రాయిగ మలువక
ఎదిరించి నిలవాలి అందరిని
వేదనలు సహించేది ఎందుకని

ఝాన్సీరాణిగా మారాలి
రుద్రమదేవిగా మసలాలి
చాంద్ బీబీగా వురకాలి
నల నాగమ్మని మరిపించాలి.

-లింగర్‌కర్ దయానంద్

## ఆదర్శనారి

మ్యారేజిడే టు టుడే
కలిమిలేముల్లో కష్టసుఖాల్లో నీడై నీతో
బాధించినా సాధించినా తోడైనీతో
ఏమిటో మరి నన్ను చూచినప్పుడల్లా
నేను కనబడినప్పుడల్లా నవ్వుతూనేయున్నారు
అది జాలో ప్రేమో హాస్యమో ఎగతాళో
మీ మనసులోని మర్మం ఇప్పటికి అర్థంకాదు
నీవు హాయిగా హ్యాపీగా నిద్రించే వేళ
చల్లగాలినై నీకు సేద తీర్చుతునేయున్నా
నీవు అలసి సొలసి పడిన వేళ
ఆడుతూ పాడుతూ ఆనందాన్నిస్తున్నా
ఆకలితో అలమటిస్తూ ఇంటికొచ్చిన వేళ
పంచ భక్ష్య పరమాన్నాలతో వడ్డిస్తున్నా
ఇష్టం లేకున్నా నీవు చెప్పేడి సోది కవితలు
విసుగు చెందకుండా వింటూనేయున్నా
నీ బంధువుల్లో నీ గొప్పతనం కోసం
నీవు కట్టమన్న కంచి పట్టు చీర కట్టుకొంటున్నా
ఈ దాంపత్య జీవనాన్ని కొనసాగిస్తున్నా
ఇన్నాళ్ళ ఈ జీవితంలో కనీస మొక్కసారన్నా
ఎప్పుడైనా ఎలా ఉన్నావని ప్రశ్నించావా!
అనారోగ్యంతో అలమటించే ఏరోజైనా
ఆప్యాయంగా అనురాగంగా పల్కరించవా?
డే ఆర్ నైట్ మీ ఆలనా పాలనలో
అస్తమించింది నా అపురూప లావణ్యం
ఆలుమగలంటే ద్వైతమేగాని అద్వైతం గాదు
అన్న సత్యం అవగాహన కొచ్చినప్పటికీ
క్షణ క్షణం ప్రతి క్షణం మీ కోసం
తపించే ఆదర్శ భరత నారిగా
మిగిలాను ఈనాటికీ

## సామాజికము

ఎప్పుడో / విముక్తి తల్లులకు
బార్‌ల ఆహ్వానమే / ఎప్పుడూ
సభ్య సమాజానికి
కత్తి ఝుళిపించు
తలలేనివాడిగా
నిలబడకు

—డా॥ మూల మల్లికార్జునరెడ్డి

చిన్నదయిన 'స్వప్న' అనే అమ్మాయి మొగుడితో కులుకుతూ వచ్చి ఆఫీసులో చకచకా పని చేసుకుని అందరినీ ఆకర్షిస్తూ ఉంటే, ఏ ఆడదానికైనా ఎలా ఉంటుంది చెప్పు. తను అన్నివిధాలుగా నష్టపోయి నట్టు, ఓడిపోయినట్టుగా ఉంటుంది. అవునా. అది చాలా సహజం" అందుకే నీతో ఆమె రిలేషన్ సరిగా లేదు" మృదువుగా, కన్విన్సింగ్ చెబుతున్న భర్తకేసి అయోమయంగా చూసింది స్వప్న.

"ఇలారా! కాఫీ కలుపుతాను" అంటూ వంటింట్లోకి తీసుకెళ్లి కాఫీ కలిపి తనకో కప్పు తీసుకుని తాగుతూ.

"స్వప్నా! రిలాక్స్! వేడిగా తాగు, అన్ని తల నొప్పులూ తగ్గిపోతాయి" అన్నాడు.

"ఏదయినా, వాళ్లు చేసింది తప్పు మాధవ్" ఒప్పుకోనట్టుగా అంది.

"నీకు వాళ్ల గొడవ ఎందుకు చెప్పు? ఏ ఆడదైనా మీద వచ్చి పడుతుంటే వద్దనే మగవాళ్లు చాలా అరుదు. మగవాడెప్పుడూ ఆడదాని మీద ఓ రాయి విసిరి చూద్దాం అనే అనుకుంటాడు. అయినా అందులోనూ నువ్వే చెప్పావు మోహన్‌కి, అతని వైఫ్‌కి అస్సలు పడదని. అలాగే పాపం వాణి తెచ్చే జీతంలోనే వాళ్ల ఇల్లు నడుస్తోందని. వాణికి ఇప్పుడే పెళ్లి చేసే ఉద్దేశం లేదని నీకు తెలుసు. అయినా నీకు వాళ్ల పర్సనల్ బాధలు అనవసరం. నీకిప్పుడు చాలా అవసరం – వాళ్లిద్దర్నీ జాబ్‌లోంచి వెంటనే గెంటేయించడం. చూడు, నువ్వెంత సంకుచితంగా ఆలోచిస్తున్నావో? 'జస్ట్ థింక్ స్వప్నా"

"మాధవ్! వాళ్లకెన్ని బాధలున్నా, ఇలా విలువలు తప్పడాన్ని నువ్వు సమర్థిస్తున్నావా?"

"తన ఆలోచన తప్పు కాదు" అన్న ఫీలింగ్ కళ్లలో తెచ్చుకుంటూ అంది స్వప్న.

అమాయకమైన చిన్న పిల్లలా అనిపించింది మాధవ్‌కి, స్వప్నని చూస్తుంటే.

తన ముఖాన్ని రెండు చేతుల్లో ఇముడ్చుకుని నుదుటి మీద చిన్నగా ముద్దుపెట్టి, దగ్గరగా లాక్కుని గుండెల మీదకి చేర్చుకుని, మార్దవంగా అన్నాడు.

"స్వప్నా! వాళ్ల వ్యక్తిగత జీవితాలు నువ్వు ఎందుకు పట్టించుకుంటున్నావు. వాళ్లు పెళ్లే చేసుకుంటారో, ఊరికే కలిసి ఉంటారో, తిరుగుతారో నీకు ఎందుకు? నీ జీవితం లాగా అందరి జీవితాలు వడ్డించిన విస్తరిలాగా హ్యాపీగా ఉండవు. అడుగడుక్కీ అప్పుల్లా మసలుకునే తల్లిదండ్రులు, మంచి స్నేహితులు, భర్త...

ఇలా నీలా అందరికి దొరకరు. ఎవరి కష్టాలు వాళ్లవి. ప్రతి మనిషిలోనూ రకరకాల బలహీనతలు ఉంటాయి. వాటిని జయించాలి. నిజమే, కాని అది అందరికీ సాధ్యపడదు. అందుకే ఎదుటి వాళ్ల బలహీనతల్ని వదిలిపెట్టి మనం వాళ్లను ఎలా ఉంటే అలా యాక్సెప్ట్ చేయాలి, నేర్చుకోవాలి. వాళ్ల బలహీనతలు మనకు హాని చేయనంతవరకు మనకేం అవసరం చెప్పు. అంతేకాని ప్రతీ క్షణం పక్కవాళ్ళ జీవితాలని సృజించి వాళ్లనేదో సంస్కరించాలన్న భావనెందకు పడు తున్నావు? నువ్వేమీ రిఫార్మర్ కావే? ముందు నువ్వు నీ బలహీనతని జయించు. నీ తప్పుని తెలుసుకో. నీ హద్దు తెలుసుకో. నీ సంగతి సరిచూసుకో. మన లైఫ్ మనకి ఉంది. ఇప్పుడు నీ బిహేవియర్ వల్ల మనం మన గురించి కాకుండా అవతలి వాళ్ల గురించి ఎక్కువగా ఆలోచిస్తూ మన సంతోషాన్ని అన్నింటికి దూరం చేసుకుంటున్నాం. మన టైం అంతా వేస్ట్ చేసుకుంటున్నాం. అది మంచిదేనా, ఆలోచించు?"

మాధవ్ మాటలు వింటుంటే స్వప్నలో వివేకం మేల్కొంది. అతనిలాంటి భర్త లభించడం పూర్వ జన్మల పుణ్యం అనిపించిందామెకి. మెరిసే కళ్లతో అతని వంక చూసి,

"మాధవ్, నాకు ఇప్పుడు అర్థమైంది. నేనెంత ఫూలిష్‌గా ఆలోచిస్తున్నానో. నా తప్పు తెలుసుకున్నాను. రేపే ఎమ్.డీతో మాట్లాడి వాణిని జాబ్‌లోకి తీసుకోవాలని రిక్వెస్ట్ చేస్తాను. అవసరమయితే ఆఫీసులోని అందరిచేతా చెప్పిస్తాను" అంది.

"వెరీ గుడ్" నవ్వుతూ అన్నాడతను.

"అండ్ ఒన్ మోర్ థింగ్'. ఆఫీసు విషయాలు ఇకనుంచి గడప దగ్గరే వదిలేస్తాను. ఇకనుంచి మనం రోజూ మన విషయాలే మాట్లాడుకుందాం మాధవ్" అతన్ని మరింతగా హత్తుకుపోతూ అంది. అతని మనస్సు ఆహ్లాదంగా మారింది.

"ఇన్ని చెప్పాను కాని, అసలు నా బలహీనతే నువ్వు" అని మనస్సులో అనుకుంటూ,

"నీ లవ్వు, నీ కోపం రెండూ భరించడం కష్టమే సుమీ" అన్నాడు.

ఆమెను రెండు చేతులలో ఎత్తేసి మంచం మీద పడుకోపెడుతూ!

"యూ" అంటూ అతనికి ఊరిపి ఆడనివ్వకుండా మాధవ్ పెదాల్ని తన పెదాలతో మూసేసింది స్వప్న. ■

## నటన

నటన ఇవాళ మనిషికి కొత్తకాదు
నటనలో మనిషి కొత్తపుంతలు తొక్కుతున్నాడు
ప్రతీరోజు ఎక్కడో ఒకచోట మనిషి నటిస్తూనే ఉన్నాడు
ఒకప్పుడు జీవితంలో నటించేవాళ్ళు
ఇప్పుడు నటనే జీవితమైపోయింది
నటనలేని జీవితాన్ని మనుషులు నమ్మడంలేదు
నిజాయితీని పట్టించుకోవట్లేదు
నటనని జీవితానికి అద్దితే తప్ప నిజాయితీని గుర్తించట్లేదు
నవ్వుల్లో నటన / స్నేహంలో నటన
ప్రేమలో నటన / సంసారంలో నటన
ఆలుమగల మధ్య నటన / అన్నదమ్ముల మధ్య నటన
నటనలేని రోజులేదు
నటించని మనిషీలేదు
ఈ సమాజానికి నటించని వాళ్ళు అక్కర్లేదు
మనిషి పుట్టాక నడక్కి బదులు నటన నేర్చుకుంటున్నాడు
అద్దం చూడాలంటే భయపడుతున్నాడు
అబద్ధాన్ని నీడలా వెనకేసుకొస్తున్నాడు
ఉదయపు నీడలా ఉన్నవాడు
సాయంత్రపు నీడలా ఎదుగుతున్నాడు
జీవితాన్నుండి నటనను వేరుచేస్తే తప్ప మనం జీవించలేం
నటన నాగరికతను నేర్పాలిగాని నాశనకారి కాకూడదు
మనిషిని నిలువెల్లా వణికిస్తున్న ఈ నటనకి స్వస్తిపలకండి
మనసుని శరీరాన్నుండి వేరుచేస్తున్న ఈ నటనకి కొత్త భాష్యం చెప్పండి
నిబద్ధతే జీవితమైన వాడికి నటన అక్కర్లేదు
కృషితో జీవితాన్ని ప్రారంభించే వాడికి నటనతో పనిలేదు
నటన ఎంతో కాలం సాగదు
చివరకు నిబద్ధతే గెలుస్తుంది
నటనకన్న జీవితం గొప్పది

–చొక్కర తాతారావు